RNI NO.TELTEL/2023/90455

మన ప్రజాప్రతినిధి దినపత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 2 సంచిక : 173 శుక్రవారం ఏప్రిల్ 18 2025, పేజీలు - 4 వేల : 2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA /ANDHRAPRADESH

# భూభారతి అవగాహన సదస్సు నేరేడుచర్ల లో



**-భూభారతిపై అధికారులకు పూర్తి అవగాహన ఉండాలి**
**-కలెక్టర్ తెజస్ నంద్ లాల్ పవార్**
**-భూ భారతి చట్టం-2025 సామాన్యుడికి సరళంగా,సులభంగా అర్ధం అయ్యేలా రూపొందించారు**
**-భూ భారతి చట్టం -2025 ను నిపుణులు, మేధావులు,రిటైర్డ్ ఉద్యోగులు,ప్రజల సలహాలతో సరళంగా, సులభంగా రూపొందించారు**
**-డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి రోజున భూ భారతి చట్టం అమలులోనికి తీసుకొని రావటం జరిగింది**
**-ప్రజలకి చట్టం పై అవగాహన తెచ్చేందుకు 23 మండలాలలో ప్రజలకి సమస్యలు ఎలా పరిష్కరించాలో అవగాహన సదస్సు లు**
**-సమస్యని బట్టి తహసీల్దార్, ఆర్ డి ఓ, కలెక్టర్ స్థాయి లో పరిష్కరించ వచ్చ**

మనప్రజాప్రతినిధి//హుజూర్ నగర్ డివిజన్:గురువారం హుజూర్ నగర్ డివిజన్ పరిధిలోని నేరేడుచర్ల మండల కేంద్రంలో ఎస్ ఆర్ ఫ్రైడ్ కన్వెన్షన్ హాల్ లో భూ భారతి చట్టం 2025 పై అవగాహన సదస్సు కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా తెలంగాణ గీతాలాపన చేసిన తదుపరి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి రోజున భూ భారతి చట్టం అమలులోనికి తీసుకొని రావటం జరిగిందని తదుపరి రాష్ట్ర స్థాయి లో, జిల్లా స్థాయి లో రెవిన్యూ సిబ్బందికి అవగాహన కల్పించటం జరిగిందని ఇప్పుడు మండల స్థాయి లో ప్రజలకి చట్టం పై అవగాహన తెచ్చేందుకు 23 మండలాలలో ప్రజలకి సమస్యలు ఎలా పరిష్కరించాలో అవగాహన సదస్సు లు నిర్వహిస్తామని పేర్కొన్నారు.ధరణిలో చాలా సమస్యలు పరిష్కరించలేనివి ఉన్నాయని ప్రతి సమస్య కలెక్టర్ ద్వారా గానీ కోర్టు ద్వారా గానీ పరిష్కరించే విధంగా ఉండేదని ప్రతి ఒక్కరు గ్రామం నుండి సూర్యాపేట వచ్చి సమస్య పై దరఖాస్తు ఇవ్వాలంటే ప్రజలకి చాలా ఇబ్బందిగా ఉండేదని కానీ భూ భారతి చట్టం ద్వారా అధికారం వికేంద్రికరణ జరుగుతుందని సమస్యని బట్టి తహసీల్దార్, ఆర్ డి ఓ, కలెక్టర్ స్థాయి లో పరిష్కరించవచ్చు అని త్వరలో గ్రామ స్థాయి లో భూ సమస్యలు పరిష్కరించేందుకు గ్రామ పరిపాలన అధికారి (జి పి ఓ) నియమించబోతున్నారని తెలిపారు.భూ భారతి చట్టం-2025 ఏప్రియల్ 14 న ప్రారంభించి నాలుగు మండలాలలో పైలెట్ ప్రాజెక్ట్ కింద అమలు జరుగుతుందని తదుపరి ప్రతి జిల్లాలో ఒక్క మండలంలో అమలు చేస్తారని అక్కడ ఏమైనా సమస్యలు పరిస్కారం కాకపోతే భూ భారతి చట్టంలో మార్పులు తెచ్చి భూ సమస్యలు తీర్చుతారని తదుపరి రాష్ట్ర వ్యాప్తంగా భూ భారతి చట్టం అమలు జరుగుతుందని తెలిపారు.సెక్షన్ 13 ద్వారా గ్రామ రెవిన్యూ రికార్డులు గతంలో రికార్డులు జమబంది చేసే వారని ధరణి లో రద్దు చేసారని ఇప్పుడు ప్రతి సంవత్సరం గ్రామ లెక్కలలో మ్యుటేషన్ జరిగిన ప్రతి సారి మార్పులు జరుగుతాయి.అలాగే ప్రతి సంవత్సరం డిసెంబర్ 31 న ప్రతి గ్రామంలో ప్రతి రైతు కి 1 బి అందజేస్తామని ఏమైనా తప్పులు ఉంటే సరి చేస్తామని తెలిపారు.భూమిలకు ఆధార్ వల్లే భూధార్ అనే యూనిక్యూ నెంబర్ ఇచ్చి ప్రతి భూమికి సరిహద్దులు నిర్ణయించి సర్వే మ్యాప్ ని భూ భారతి పోర్టల్ లో అప్డేట్ చేస్తామని తదుపరి ప్రజలు పోర్టల్ నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చు అని తెలిపారు.రాబోయే రోజులలో భూ సమస్యలు పరిష్కరించేందుకు రెవిన్యూ అధికారులు కృషి చేస్తారని తెలిపారు.సెక్షన్ 4 ద్వారా (1971 ఆర్ ఓ ఆర్ చట్టం)రికార్డులో తప్పుల సవరణ, భూమి పై ఉండి రికార్డులో నమోదు లేకపోతె దరఖాస్తు చేసుకోవాలని, ధరణిలో ఈ అవకాశం లేదని తెలిపారు.సెక్షన్ 5 ద్వారా వ్యవసాయ భూముల కొనుగోలు, గిఫ్ట్, తనఖ బదిలీ లు, బాగపంపకాలు ద్వారా తహసీల్దార్ రిజిస్ట్రేషన్ చేసి మ్యుటేషన్ చేసి హకులు రికార్డులలో నమోదు చేసి పాస్ పుస్తకం జారీ చేస్తారు.స్లాట్ బుకింగ్ సామాన్యులు కూడా బుక్ చేసే విధంగా ఈ చట్టం రూపొ%శీ%డించారు.సెక్షన్ 7 వారసత్వ%శీ%గా వచ్చిన భూములు పౌతి చేసేటప్పుడు కుటుంబ సభ్యులకి నోటీసులు జారీ చేసి వారం వెయిటింగ్ పీరియడ్ ఉంటుందని ఈ సమయంలో కుటుంబ సభ్యులు అభ్యంతరాలు చేయవచ్చు అని ఏమి అభ్యంతరాలు లేకపోతే తహసీల్దార్ మ్యుటేషన్ చేస్తారని ఒకవేళ తహసీల్దార్ మ్యుటేషన్ చేయకపోతే 30 రోజులలో ఆటోమేటిక్ గా డీముడ్ మ్యుటేషన్ జరుగుతుందని తెలిపారు. సెక్షన్ 8 ద్వారా సివిల్ రెవిన్యూ కోర్ట్,లోక్ అదాలత్ అసైన్మెంట్, 38 ఈ, 13 బి, ఓ ఆర్ సి, సేల్ సర్టిఫికెట్ మొదలగు వాటి గురించి ఆర్ డీ ఓ కి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.సెక్షన్ 6 ద్వారా సాదా బైనమా ద్వారా క్రమబద్ధికరణ 2014 జూన్ 2 కంటే ముందు సాదా కాగీతం ద్వారా కొనుగోలు చేసిన వారు భూమి పై 12 సం. లు కబ్జా లో ఉండి 2020 అక్టోబర్ లో ధరఖాస్తు చేసుకున్న వారు ఆర్ డీ ఓ విచారణ చేసి ప్రస్తుత స్టాంప్ డ్యూటీ చెల్లించి హక్కుల రికార్డ్ లో నమోదు చేసి పాస్ బుక్ జారీ చేస్తారు.సెక్షన్ 15 ద్వారా అప్పీల్ వ్యవస్థ తహసీల్దార్ లు చేసిన మ్యుటేషన్ లపై ఆర్ డీ ఓ కి, ఆర్ డి ఓ చేసిన మ్యుటేషన్ లపై కలెక్టర్ కి అప్పీల్ చేసుకోవచ్చు అని తెలిపారు. ధరణిలో అప్పీల్ వ్యవస్థ లేదు కోర్ట్ లను ఆశ్రయించాల్సిందే.భూ భారతి చట్టం పై పిపిటి ద్వారా ప్రజలకి కలెక్టర్ వివరించారుఅదనపు కలెక్టర్ మాట్లాడుతూ గత నాలుగున్నర సంవత్సరాలుగా ధరణిలో చాలా సమస్యలు ఉన్నాయని ప్రజలు కలెక్టర్ కార్యాలయ చుట్టూ తిరిగారని అప్పుడు అధికారులు ఏమి చెయలేకపోయారని ధరణి వైఫల్యాలు సరిదిద్ది పారదర్శకంగా గౌరవ ముఖ్యమంత్రి గారి చేతుల మీదుగా భూ భారతి చట్టం ఏప్రియల్ 14 నాడు ప్రారంభం జరిగిందని సాధాబైనామా ధరఖాస్తులు ధరణిలో పరిస్కారం కాలేదని భూ భారతిలో నేరేడుచర్ల మండలంలో 1126 సాధాబైనామ ధరఖాస్తులు పరిశీలించి క్రమబద్దికరిస్తామని గతంలో గ్రామ స్థాయి లో వి ఆర్ ఓ, వి ఆర్ ఎలుండెవరని ధరణి అమలు తర్వాత గ్రామాలలో అధికారులు లేరని ఇప్పుడు రెవిన్యూ వ్యవస్థ ని పటిష్ట పర్చేందుకు జిల్లాలో 279 మంది గ్రామ పరిపాలన అధికారులు రాబోతున్నారని వారితో పలు సమస్య లు గ్రామ స్థాయి లో పరిస్కారం అవుతాయని తెలిపారు. ఈ చట్టంలో. రైతుల భూమి రికార్డులలో భద్రంగా ఉంటుందని,ప్రజలు కోర్ట్ లు చుట్టూ తిరగకుండా అప్పీల్ వ్యవస్థ రూపొదించరని తెలిపారు. రెవిన్యూ అధికారులు ప్రజలకి సహకరిస్తు వారి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలని తెలిపారు.ఈ సమావేశం లో ఆర్ డి ఓ శ్రీనివాసులు,తహసీల్దార్ సైదులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి,పి ఎ సి ఎస్ చైర్మన్లు, మాజీ ప్రజా ప్రతినిధులు,రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

